క్లుప్తంగా

వైభవంగా సంకట హర చతుర్థి



పలమనేరు: పట్టణంలోని బసవన్నగుడిలో శనివారం సంకటహర చతుర్థిని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ముందుగా బసవేశ్వరునికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం వినాయకస్వామికి అభిషేక పూజలు చేసి సంకట హర చతుర్థి వ్రతాన్ని నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. తీర్థప్రసాదాలను అందజేశారు.

సస్యరక్షణతో మామిడిలో అధిక దిగుబడులు

పులిచెర్ల(కల్లూరు): మామిడిలో రైతులు సరైన సస్యరక్షణ పాటిస్తే మంచి దిగుబడులు పొందవచ్చని ఉద్యానవన శాఖాధికారి సంతోషి కుమారి తెలిపారు. శనివారం మండలంలోని మామిడి రైతులకు సస్యరక్షణపై అవగాహన కల్పించారు. ప్రస్తుతం పూత, పిందె దశలో ఉందని, ఈ సమయంలో వీటికి తెగుళ్ల సోకే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా బంకరోగం, తామర పురుగు, తేనెమంచు పురుగులు ఆశిస్తాయని తెలిపారు. వీటి నివారణకు డైనొటెఫ్రాన్ లేదా పిమెట్రోజిన్ 0.3 ఎంఎల్‌కు లీటరు నీరు కలిపి పిచికారీ చేయాలన్నారు. దీంతోపాటు వేపనూనె 2ఎంఎల్ లీటరు నీటితో కలిపి పిచికారీ చేస్తే మంచి దిగుబడులు పొందవచ్చన్నారు.

మెరుగైన వైద్యం అందించాలి



సూచనలిస్తున్న ఆరోగ్యశాఖాధికారి ప్రకాశం

పెద్దపంజాణి: రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి జి.ప్రకాశం అన్నారు. మండల కేంద్రంలోని ఆరోగ్య కేంద్రాన్ని శనివారం ఆయన తనిఖీ చేశారు. హాజరు పట్టిక, రికార్డులను పరిశీలించారు. ఆరోగ్య కేంద్రంలో అమలవుతున్న ప్రభుత్వ పథకాలు, కాన్పులు, వ్యాక్సినేషన్, హైరిస్కు కేసుల వివరాలపై వైద్యాధికారి మురళితో సమీక్షించారు.

నేడు, రేపు కురబ జాతర

కుప్పంరూరల్: మండల పరిధిలోని వానగుట్టపల్లెలో వెలిసిన శ్రీసిద్ధేశ్వరస్వామి ఆలయ జాతర ఆది, సోమవారాలు ఘనంగా నిర్వహించనున్నట్లు కురబ కులస్తులు చెప్పారు. తొలిరోజు ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ఆలయ ప్రాంగణంలో వంటావార్పు చేసి భక్తులకు అన్నప్రసాదాలు పంచిపెడతారు. సోమవారం తలపై టెంకాయలు కొట్టి మొక్కులు తీర్చుకోనున్నారు. జాతరకు పెద్ద ఎత్తున బయటి ప్రాంతాల నుంచి భక్తులు రానున్న నేపథ్యంలో నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

వ్యాక్సినేషన్ పరిశీలన



రికార్డులు పరిశీలిస్తున్న అధికారి శ్రీనివాసులు

సోమల: సోమల, కరకమందలో వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని జిల్లా మలేరియా నివారణ అధికారి శ్రీనివాసులు శనివారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఐదేళ్లలోపు చిన్నారులకు తప్పనిసరిగా టీకాలు వేయించాలని తల్లిదండ్రులకు సూచించారు. టీకాల రికార్డులు పరిశీలించారు. టీకాలపై గ్రామీణులకు అవగాహన కల్పించాలని సిబ్బందిని ఆదేశించారు. సీహెచ్ఓ అమరనాథ, పీహెచ్ఎం ఇంద్రావతి, పర్యవేక్షకులు రహీమా, చిన్నప్ప, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

మండలి పోరుకు అంతా సిద్ధం



పలమనేరులో ఏర్పాటు చేసిన రిసెప్షన్, డిస్ట్రిబ్యూషన్ సెంటర్



పలమనేరు బాలికోన్నత పాఠశాల పోలింగ్ బూత్‌ల వద్ద ఏర్పాట్లు

- ఒక్కో పోలింగ్ కేంద్రానికి 10 మంది అధికారులు
- సమస్యాత్మక కేంద్రాల్లో వీడియో నిఘా
- పలమనేరులో రిసెప్షన్, డిస్ట్రిబ్యూషన్ సెంటర్
- పాలిటెక్నిక్ కళాశాలలో తాత్కాలిక స్ట్రాంగ్ రూమ్

పలమనేరు: పలమనేరు రెవిన్యూ డివిజన్‌లో సోమవారం జరగనున్న పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లను అధికారులు పూర్తి చేశారు. పట్టణ సమీపంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల వద్ద రిసెప్షన్, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. పోలింగ్ పూర్తయ్యాక బ్యాలెట్ బాక్సులను సైతం ఇక్కడి తాత్కాలిక స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరచనున్నారు. ఏర్పాట్లను పలమనేరు ఆర్డీవో శివయ్య శనివారం పరిశీలించారు. రెవెన్యూ, మున్సిపల్ అధికారులతో ఆయన ఏర్పాట్లపై సమీక్షించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో పీవో, ఏపీవో, ఇద్దరు ఓపీవోలు, మైక్రో అబ్జర్వర్, వీఆర్వో, ఇద్దరు పోలీసులు విధుల్లో ఉంటారు. పోలింగ్ కేంద్రాల వద్ద బారికేడ్లను సిద్ధం చేశారు. ఓటర్లకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించారు. వెబ్ కాస్టింగ్ నిఘాలో పోలింగ్ నిర్వహించనున్నారు.

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు

డివిజన్ పరిధిలో పుంగనూరు, వీకోట, పలమనేరు, బంగారుపాళెం, సదుం, సోమల పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మక కేంద్రాలుగా అధికారులు గుర్తించారు. ఇక్కడ కేంద్రం పరిసరాల్లోనూ వీడియో నిఘా ఏర్పాటు చేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలను జరక్కుండా గట్టి పోలీసు భద్రను ఏర్పాటు చేసినట్టు పలమనేరు డీఎస్పీ సుధాకర్‌రెడ్డి పేర్కొన్నారు. కాగా, డివిజన్ పరిధిలోని మద్యం దుకాణాలు శనివారం నాలుగు గంటలకు మూతబడ్డాయి.

ఎమ్మెల్సీ ఎన్నికల వివరాలు	
పలమనేరు డివిజన్‌లో మండలాలు:	10
పట్టభద్రుల ఓటర్లు:	16,872
ఉపాధ్యాయ ఓటర్లు:	1301
పట్టభద్రుల పోలింగ్ కేంద్రాలు:	20
ఉపాధ్యాయ స్థానం కేంద్రాలు :	10

పటిష్టంగా ఏర్పాట్లు



ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లను పటిష్టంగా చేపట్టాం. ఆదివారం ఉదయం 9 గంటల నుంచి రిసెప్షన్, డిస్ట్రిబ్యూషన్ సెంటర్లలో ఎన్నికల సిబ్బందికి సామగ్రిని అందజేస్తాం. ప్రత్యేక వాహనాల్లో వీరిని పోలింగ్ కేంద్రాలకు పంపుతాం. సోమవారం పోలింగ్ ముగిసిన వెంటనే బ్యాలెట్ బాక్సులను పట్టణ సమీపంలోని స్ట్రాంగ్‌రూమ్‌కు తరలిస్తాం. ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహిస్తాం.

– శివయ్య, ఆర్డీఓ, పలమనేరు

పేర్నాటికి ఓటుతో అభివృద్ధికి మద్దతు



కుప్పం: ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్సీ భరత్

కుప్పంరూరల్: రాష్ట్రంలో ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్‌రెడ్డి చేసిన అభివృద్ధిని చూసి ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్లు విజ్ఞతతో ఓటు వేయాలని ఎమ్మెల్సీ భరత్ కోరారు. వైఎస్సార్ సీపీ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి, ఉపాధ్యాయ అభ్యర్థి పర్వతరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలించాలని కోరుతూ చివరి రోజు శనివారం వైఎస్సార్ సీపీ శ్రేణులు పెద్ద ఎత్తున ప్రచారాలు నిర్వహించారు. కుప్పం పట్టణంలోని ప్యాలెస్ ఎక్స్‌టెన్షన్‌లో ఓటర్లను కలిసి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని ఎమ్మెల్సీ భరత్ అభ్యర్థించారు. మున్సిపల్ చైర్మెన్ డాక్టర్ సుధీర్ మున్సిపల్ పరిధిలోని పలార్లపల్లె, వడ్డిపల్లె, రాజీవ్ కాలనీల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ భరత్, మున్సిపల్ చైర్మెన్ సుధీర్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిలబెట్టిన పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి, పర్వతరెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. అధికార పార్టీ మద్దతు అభ్యర్థులకు ఓటు వేస్తే వారు ఎమ్మెల్సీలుగా ఎన్నికై ముఖ్యమంత్రి దృష్టికి సమస్యలు తీసుకెళ్లి పరిష్కరించడానికి వీలవుతుందని పేర్కొన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రంలో పరిశ్రమల అభివృద్ధితోపాటు నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. దేశంలోనే పారిశ్రామిక హబ్‌గా రాష్ట్రం అభివృద్ధి చెందుతోందన్నారు. తద్వార స్థానిక యువతతోపాటు నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉంటాయని తెలిపారు. నాడు-నేడు ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రాభివృద్ధికి పట్టభద్రులు సహకరించాలన్నారు. పేర్నేటి శ్యాంప్రసాద్ రెడ్డి గెలుపునకు పట్టభద్రులు, ఉపాధ్యాయులు సహకరించాలని భరత్ కోరారు. కరోనా కష్ట కాలంలో కూడా హామీలు నెరవేర్చి, మహోత్తర అభివృద్ధి చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నాయకత్వాన్ని బలపరచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు నాగరాజు, గణపతి, ఇన్‌చార్జిలు సునీల్, రమేష్‌రెడ్డి, ఇతరులు ఉన్నారు.



పలార్లపల్లెలో మున్సిపల్ చైర్మన్ సుధీర్ ప్రచారం

వేర్వేరుగా పోలింగ్ కేంద్రాల ఏర్పాటు

రామకుప్పం: పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌కు సర్వం సిద్ధం చేసినట్లు తహసీల్దార్ మురళి తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో 1,420 మంది పట్టభద్రుల ఓటర్లు, 42 ఉపాధ్యాయ ఓటర్లు ఉన్నారన్నారు. మండల కేంద్రంలోని రామకుప్పం జెడ్పీ బాలుర పాఠశాలలో పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎన్నికలకు వేర్వేరుగా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు.

పకడ్బందీగా ఎన్నికలు

రొంపిచెర్ల: ఎమ్మెల్సీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని తహసీల్దార్ అమరనాథ్ అన్నారు. శనివారం తహసీల్దార్ కార్యాలయంలో సిబ్బందితో సమావేశాన్ని నిర్వహించారు. వీఆర్వోలు, గ్రామ సేవకులు ఆది, సోమవారాలు స్థానిక బాలుర ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రంలో అందుబాటులో ఉండాలన్నారు. ఓటర్లకు సౌకర్యంగా తాగునీరు, నీడ ఏర్పాటు చేయాలన్నారు. 44 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. డీటీ వెంకటరమణారెడ్డి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ అబ్దుల్ ఖాదర్, వీఆర్వోలు పాల్గొన్నారు.

ఏర్పాట్ల పరిశీలన

సోమల: ఎమ్మెల్సీ ఎన్నికలకు మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన రెండు పోలింగ్ కేంద్రాలను శనివారం తహసీల్దార్ శ్యాంప్రసాద్ రెడ్డి, ఎంపీడీఓ నాగరాజ పరిశీలించారు. ఓటర్లకు ఇబ్బంది కలుగకుండా తాగునీరు, నీడ వసతి కల్పించాలని సిబ్బందిని ఆదేశించారు. చౌడేపల్లె రూరల్ సీఐ మధుసూదన్ రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ శ్యాంప్రసాద్ రెడ్డి, ఆర్ఐ సుబుక్తుల్లా పంచాయతీ కార్యదర్శి దివ్యభారతి పాల్గొన్నారు.

144 సెక్షన్ అమలు

చౌడేపల్లె: మండలకేంద్రంలోని హైస్కూల్‌వీధిలో ఆదివారం నుంచి సోమవారం సాయంత్రం వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందని సీఐ మధుసూధనరెడ్డి తెలిపారు. శనివారం ఉన్నత పాఠశాలలో పట్టుభద్రుల ఎన్నికల్లో భాగంగా ఏర్పాటు చేసిన మూడు పోలింగ్ కేంద్రాలను ఎస్ఐ రవికుమార్‌తో కలిసి పరిశీలించారు.

కర్ణాటక మద్యం విక్రేతలు ముగ్గురు అరెస్ట్

పుంగనూరు: కర్ణాటక మద్యం విక్రయిస్తున్న ముగ్గురిని అరెస్ట్ చేసినట్లు ఎస్ఈబీ టాస్క్‌ఫోర్స్ సీఐ ఏ. మాధవ స్వామి తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని శీకారిపాళ్యంలో దాడులు నిర్వహించామన్నారు. కర్ణాటక మద్యం విక్రయిస్తున్న గిరిబాబు, వెంకటరమణ, మునెమ్మను అరెస్ట్ చేసి, 73 బాటిళ్ల కర్ణాటక మద్యం, 35 లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసి, నిందితులను అరెస్ట్ చేసి, రిమాండుకు తరలించినట్లు పేర్కొన్నారు. ఎస్ఐమస్తాన్, సెబ్ పోలీసులు పాల్గొన్నారు.

కోడిపందెం రాయుళ్ల అరెస్టు

సదుం: కోడిపందెం ఆడుతున్న 13 మందిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ మారుతి శనివారం తెలిపారు. సోమల, సదుం మండల సరిహద్దు వల్లిగట్ల సమీపంలో కోడిపందాలు నిర్వహిస్తున్నట్లు సమాచారం రావడంతో స్థావరాలపై దాడి చేసినట్టు చెప్పారు. నాలుగు కోళ్లు, రూ.8400 నగదు స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసినట్టు వెల్లడించారు.

మున్సిపల్ చైర్మన్ దాతృత్వం

కుప్పం రూరల్: కుప్పం మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్ మరోమారు దాతృత్వాన్ని చాటు కున్నారు. నూతన నిర్మించిన వైఎస్సార్ ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్‌లోకి రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ఇటీవలే మార్చారు. దివ్యాంగులు మెట్లు ఎక్కలేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని పలువురు సుధీర్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన రూ.12 వేల విలువ చేసే వీల్ చైర్‌ను వితరణగా అందించారు. శనివారం కుప్పం రిజిస్ట్రార్ వెంకటసుబ్బయ్యకు వీల్‌చైర్‌ను అందజేశారు.

చట్టాలపై అవగాహన అవసరం



మాట్లాడుతున్న న్యాయమూర్తి కార్తీక్

పుంగనూరు: మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి కార్తీక్ అన్నారు. మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా శనివారం ఉలవలదిన్నె గ్రామంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. న్యాయమూర్తి మాట్లాడుతూ మహిళలు స్వయం కృషితో అభివృద్ధి చెందుతూ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించిన రోజున సమాజం అభివృద్ధి చెందినట్లేనని తెలిపారు. మహిళా రక్షణ చట్టాలను, పథకాలను వినియోగించుకోవాలని సూచించారు. చట్టాలపై అవగాహన ఉంటే ఎలాంటి సమస్యలైనా సులభంగా ఎదుర్కొని వచ్చని తెలిపారు. న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు విజయ్ కుమార్, న్యాయవాది జహుర్‌బాషా, ఐకేపీ కోఆర్డినేటర్ రవి పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో జాతర



మాట్లాడుతున్న సీఐ మధుసూదన్‌రెడ్డి, పక్కన కమిషనర్ నరసింహప్రసాద్‌రెడ్డి

పుంగనూరు : ప్రశాంత వాతావరణంలో సుగుటూరు గంగమ్మ జాతర నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని సీఐ మధుసూదన్‌రెడ్డి తెలిపారు. శనివారం పట్టణ పోలీస్‌స్టేషన్‌లో మున్సిపల్ కమిషనర్ నరసింహప్రసాద్‌రెడ్డితో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఈ నెల 14, 15వ తేదీల్లో జాతరను పురస్కరించుకుని ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టామన్నారు. అరబిక్ కళాశాల వైపు నుంచి వచ్చే వాహనాలను బైపాస్‌రోడ్డు మీదుగా చదళ్ల క్రాస్‌కు మళ్లిస్తున్నట్లు వెల్లడించారు. అలాగే సెంటర్‌లాడ్జి, తూర్పు మొగశాల, నగిరివీధి, బ్రాహ్మణవీధి, కట్టక్రిందపాళ్యంలో కార్లు, ద్విచక్రవాహనాల రాకపోకలను నిషేధించినట్లు తెలిపారు. 53 సీసీ కెమెరాలతో కట్టుదిట్టంగా నిఘా పెడుతున్నట్లు వివరించారు. ముగ్గురు డీఎస్పీలు, 8 మంది సీఐలు, 22 మంది ఎస్ఐలు, 350 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఎమ్మెల్సీ కోడ్ నేపథ్యంలో 144 సెక్షన్ అమలు చేస్తున్నామని ప్రకటించారు. ఎస్ఐలు మోహన్‌కుమార్, కుళ్లాయప్ప పాల్గొన్నారు.

పీస్ కమిటీ సమావేశం

గంగమ్మ జాతరను పురస్కరించుకుని పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ అలీమ్‌బాషా , వక్ఫ్ బోర్డు చైర్మన్ అమ్ముతో కలసి సీఐ మధుసూదన్‌రెడ్డి విలేకర్లతో మాట్లాడారు. అన్ని మతాలవారు స్నేహపూర్వకంగా మెలుగుతూ జాతరను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో జాగరణ సమితి నేతలు పరమేష్, కాళిదాసు, వెంకటేష్, ముస్లిం నేతలు అయూబ్‌ఖాన్, ఇర్ఫాన్, ఇబ్రహీం పాల్గొన్నారు.

అవివేకంతోనే లోకేష్ ఆరోపణలు



సమావేశంలో మాట్లాడుతున్న పెద్దిరెడ్డి

సదుం : మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డిపై లోకేష్ అవాస్తవ ఆరోపణలు చేయడం ఆయన అవివేకానికి నిదర్శనమని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి మండిపడ్డారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. లోకేష్ పాదయాత్ర ముగిసేలోపు టీడీపీ భూస్థాపితం కావడం ఖాయమన్నారు. గతంలో ముఖ్యమంత్రులుగా పనిచేసిన చంద్రబాబు, కిరణ్ కుమార్‌రెడ్డి జిల్లాకు చేసింది శూన్యమని స్పష్టం చేశారు. జాతీయ రహదారుల అభివృద్ధిని సైతం వ్యక్తిగత కక్షలతో నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని 14 నియోజకవర్గాల్లో అభివృద్ధి పనులు చేపట్టారని వెల్లడించారు. టీడీపీ హయాంలో ఒక్క ప్రాజెక్టు కూడా నిర్మించలేదని, ప్రస్తుతం మంత్రి పెద్దిరెడ్డి చొరవతో మూడు ప్రాజెక్టుల పనులు ముమ్మరంగా సాగుతున్నాయని వివరించారు. చంద్రబాబు ప్రాతినిథ్యం వహిస్తున్న కుప్పానికి సైతం హంద్రీ-నీవా ద్వారా నీరు అందించనున్నట్లు తెలిపారు. బాబు వస్తే జాబు వస్తుందని, ఉన్నవి ఊడగొట్టారని, కేవలం లోకేష్‌కు మాత్రమే జాబ్ ఇచ్చారని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇప్పటి వరకు దాదాపు 6లక్షల మందికి ఉద్యోగావకాశాలు కల్పించారని స్పష్టం చేశారు. కనీసం సర్పంచ్‌గా కూడా గెలవని లోకేష్‌కు మాట్లాడే అర్హతే లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అయినప్పటికీ ఆయన సవాల్‌కు ఎంపీ మిథున్‌రెడ్డి స్పందించారని, జిల్లా అభివృద్ధిపై చర్చకు రావాలని సవాల్ విసిరారని, దీనికి లోకేష్ కట్టుబడాలని సూచించారు. జెడ్పీటీసీ సభ్యుడు సోమశేఖర్‌రెడ్డి, ఎంపీపీ ఎల్లప్ప, సింగిల్ విండో చైర్మన్ తిమ్మారెడ్డి, సచివాలయాల కన్వీనర్ ప్రకాష్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ధనుంజయరెడ్డి, కో-ఆప్షన్ సభ్యుడు ఇమ్రాన్, రెడ్డెప్పరెడ్డి, బాబురెడ్డి, పుత్రాజు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు వెంకటస్వామి, గిరిధర్‌రెడ్డి, పాపిరెడ్డి, ఎల్లారెడ్డి పాల్గొన్నారు.

కోలాహలంగా మైలేరు

పలమనేరు మండలం కొలమాసనపల్లె పంచాయతీ కల్లాడు గ్రామంలో శనివారం మైలేరు కోలాహలంగానిర్వహించారు. కోడెగిత్తలను పరుగెత్తించారు. నిర్దేశిత స్థలానికి ముందుగా చేరుకున్న ఎద్దు గెలుపొందినట్లు ప్రకటించారు. ఆయా గిత్తల యజమానులకు బహుమతులు అందజేశారు. ఎద్ల పరుగుపందేలను వీక్షించేందుకు పెద్దసంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. -పలమనేరు



ముమ్మరంగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం





పుంగనూరు: ప్రచారంలో కౌన్సిలర్లు కిజర్‌ఖాన్, నయీంతాజ్, ఇంతియాజ్, వక్ఫ్‌బోర్డు చైర్మన్ అమ్ము ప్రచారం



తుడుంవారిపల్లె ప్రచారంలో మురళీధర్



వి.కోట: కరపత్రాన్ని అందజేస్తున్న ఎంపీపీ యువరాజు

పుంగనూరు: వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి శ్యామ్ ప్రసాద్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ పట్టణంలో శనివారం నేతలు, ప్రజాప్రతినిధులు ముమ్మర ప్రచారం చేశారు. ఎస్ఎస్‌పేటలో మున్సిపల్ చైర్మన్ అలీమ్‌బాషా, మున్సిపల్ వైస్ చైర్మన్ సీఆర్‌లలిత, కౌన్సిలర్ రాఘవేంద్ర ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. గోకుల్‌వీధిలో జిల్లా వక్ఫ్‌బోర్డు చైర్మన్ అమ్ము, కన్వీనర్ వరదారెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. సుబేదారు వీధిలో కౌన్సిలర్లు కిజర్‌ఖాన్, నయీంతాజ్, వైఎస్సార్‌సీపీ మైనారిటీ కార్యదర్శి ఇంతియాజ్ కరపత్రాలు పంచుతూ ప్రచారం చేశారు. షిరిడిసాయినగర్‌లో కౌన్సిలర్ కొండవీటి నటరాజ, హైస్కూల్ వీధిలో కౌన్సిలర్ త్యాగరాజు, తిరుపతి రోడ్డులో కౌన్సిలర్ జయభారతి, వైఎస్సార్‌సీపీ నాయకుడు జయకృష్ణ కరపత్రాలు పంపిణీ చేశారు. చింతలవీధిలో కౌన్సిలర్లు రెడ్డెమ్మ, కాళిదాసు, కుమ్మరవీధిలో కౌన్సిలర్ జేపీయాదవ్ ప్రచారంలో పాల్గొని శ్యామ్‌ప్రసాద్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ ప్రచారాల్లో నాయకులు త్రిమూర్తిరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, లక్ష్మణ్‌రాజు, రమణ, ఖాన్, సలామత్ పాల్గొన్నారు.

పేర్నాటిని గెలిపించండి

పులిచెర్ల(కల్లూరు): వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పాల ఏకిరి కార్పొరేషన్ చైర్మన్ మురళీధర్ కోరారు. మండలంలోని తుడుంవారిపల్లెలో శనివారం ఆయన ఎన్నికల ప్రచారం చేశారు. ఓటర్లను కలిసి కరపత్రాలను అందజేశారు. నాయకులు నాదమునిరెడ్డి. కోదండ, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

మొదటి ప్రాధాన్యత శ్యాంప్రసాద్‌రెడ్డికి ఇవ్వండి

వి.కోట: వైఎస్సార్‌సీపీ మద్దతు అభ్యర్థి పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని ఎంపీపీ యువరాజు కోరారు. శనివారం మండలంలోని చింతమాకులపల్లి పంచాయతీ పరిధిలో పట్టభద్రుల ఓటర్లను కలిసి శ్యాంప్రసాద్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. సర్పంచ్ రామచంద్రప్ప, సచివాలయాల కన్వీనర్లు, రమేష్, నాగరాజు, నాయకులు వెంకటేష్, నారాయప్ప, వరదరాజులు, భాస్కర్, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

వార్డుల్లో ఇంటింటి ప్రచారం

పలమనేరు: తూర్పు రాయలసీమ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు పేర్నాటి శ్యామ్‌ప్రసాద్ రెడ్డి, పర్వత రెడ్డికి తొలి ప్రాధాన్యత ఓటునేసి గెలిపించాలని పట్టణంలోని ఆయా వార్డు కౌన్సిలర్లు, నాయకులు శనివారం ఓటర్ల ఇంటింటి ప్రచారం చేశారు. ఈ ప్రచారాల్లో మార్కెట్ కమిటీ చైర్మన్ హేమంత్ కుమార్‌రెడ్డి, కౌన్సిలర్లు శ్యామ్‌సుందర్‌రాజు, గుల్జార్ రహీంఖాన్, నాగరాజు, కుమార్, షబ్బీర్, హేమంత్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

వంద శాతం పోలింగ్ జరగాలి

పెద్దపంజాణి: ఎమ్మెల్సీ ఎన్నికల్లో వంద శాతం పోలింగ్ జరిగేలా ప్రజాప్రతినిధులు, నాయకులు కృషి చేయాలని వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ బాగారెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలో శనివారం ఆయన పార్టీ నాయకుల సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పార్టీ శ్రేణులపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఎమ్మెల్సీ అభ్యర్థులు పేర్నాటి శ్యాంప్రసాద్ రెడ్డి, పర్వత రెడ్డి చంద్రశేఖర్‌రెడ్డిని మెజారిటీతో గెలిపించాలని కోరారు. వైస్ ఎంపీపీ జీడీబాబు, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు హరినాథ్, జిల్లా కార్యదర్శి తమ్మిరెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు మోహన్‌రెడ్డి, సర్పంచ్ రవికుమార్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

శాంతిపురం: చివరి రోజు వైఎస్సార్ సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ముమ్మరంగా పాల్గొన్నారు. రెస్కో వైస్ చైర్మన్ కోదండరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాసులు, మండల కన్వీనర్ బుల్లెట్ దండపాణి ఆధ్వర్యంలో గ్రామాల్లో పట్టభద్రులను కలిసి ఓట్లు అభ్యర్థించారు. పట్టభద్రుల అభ్యర్థి పేర్నాటి శ్యామ్‌ప్రసాద్ రెడ్డికి, ఉపాధ్యాయ అభ్యర్థి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డికి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. అభివృద్ధి, సంక్షేమం, నైపుణ్య పెంపు, ఉపాధి కల్పనకు ప్రాధాన్యం ఇస్తు న్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మద్దతు ఇవ్వాలని కో రారు. కెనమాకులపల్లి, తుమ్మిశి, చెంగుబళ్ల, గుంజార్లపల్లి, సొన్నేగానిపల్లి పంచాయతీల్లో నాయకులు పర్యటించారు. కార్పొరేషన్ల డైరెక్టర్లు చెంగప్ప, పెద్దన్న, కృష్ణమూర్తి, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు రఘురామిరెడ్డి, విజయ కుమార్, దేవేంద్రప్ప, కృష్ణ, అశ్వత్‌బాబు, మంజునాథ రెడ్డి, కుమార్ పాల్గొన్నారు.







పలమనేరులో ప్రచారం చేస్తున్న ఏఎంసీ చైర్మన్ హేమంత్‌కుమార్‌రెడ్డి కౌన్సిలర్లు, పెద్దపంజాణి: సమావేశంలో పాల్గొన్న వైఎస్సార్ సీపీ నేతలు, గుండిశెట్టిపల్లిలో ప్రచారం